**పొగాకు బోర్డు : గుంటూరు**
(భారత ప్రభుత్వము, వాణిజ్య మంత్రిత్వ శాఖ, )
ఐ.యస్.ఓ. 9001:2015 గుర్తింపు పొందిన సంస్థ
పి.బి.నెం.322, శ్రీనివాసరావుతోట, జి.టి.రోడ్, గుంటూరు - 522004
ఫోన్ నెం.0863-2358399, ఫ్యాక్స్: 0863-2354232

## ప్రకటన

వర్జీనియా పొగాకు ప్రొసెసర్ లేదా తయారీదారు, పొగాకు లేదా పొగాకు ఉత్పత్తుల ఎగుమతిదారు, లేదా పొగాకు ప్యాకర్ లేదా డీలర్ లేదా కమర్షియల్ గ్రేడర్స్ గా 2020 వ సంవత్సరము నమోదు కొరకు-

---

పొగాకు బోర్డు చట్టము 1975 నిబంధన 11ఎ మరియు 12 ప్రకారము ఏ వ్యక్తి గాని/ ఏ సంస్థగాని వర్జీనియా పొగాకు ప్రాసెసర్ లేదా తయారీదారు లేదా పొగాకు లేదా పొగాకు ఉత్పత్తుల ఎగుమతి దారు లేదా పొగాకు ప్యాకరు లేదా డీలరు లేదా కమర్షియల్ గ్రేడర్‌గా చట్ట ప్రకారము నమోదు చేసుకోనవలెను. కాని యెడల ప్రొసెసర్‌గా లేదా తయారీదారుగా లేదా పొగాకు లేదా పొగాకు ఉత్పత్తిదారునిగా లేదా ప్యాకరుగా లేదా డీలరుగా లేదా కమర్షియల్ గ్రేడర్‌గా ఏ విధమైన కార్యకలాపములు చేపట్టరాదు.

పొగాకుబోర్డు చట్టము 1975 నిబంధనల ప్రకారము వర్జీనియా పొగాకు ప్రాసెసర్ లేదా తయారీదారు లేదా పొగాకు లేదా పొగాకు ఉత్పత్తుల ఎగుమతి దారు లేదా పొగాకు ప్యాకరు లేదా డీలరు లేదా కమర్షియల్ గ్రేడర్‌గా 2020వ సంవత్సరమునకు రిజిస్ట్రేషన్ / రెన్యువల్ రిజిస్ట్రేషన్ కొరకు సంబంధించిన మార్గదర్శకములు పొగాకుబోర్డు వెబ్‌సైట్ www.indiantobacco.com ద్వారా తెలుసుకొనవచ్చును. 2020వ సంవత్సరమునకు ట్రేడర్స్ నుండి రిజిస్ట్రేషన్ మరియు రెన్యువల్స్ కొరకు దరఖాస్తులు అహ్వానించబడుచున్నాయి.

- 2020వ సంవత్సరమునకు రిజిస్ట్రేషన్ / రెన్యువల్ రిజిస్ట్రేషన్ కొరకు ట్రేడర్స్ తమ దరఖాస్తులను పొగాకుబోర్డు ఆన్‌లైన్ పోర్టల్ www.tobaccoboard.in ద్వారా మాత్రమే సమర్పించాలి.
- రిజిస్ట్రేషన్ ఫీజులు డిమాండ్ డ్రాఫ్ట్ "టుబాకోబోర్డు" పేరుపైన గుంటూరులో చెల్లించబడునట్లు మాత్రమే చెల్లించవలెను. రిజిస్ట్రేషన్ ఫీజుల వివరముల కొరకు మార్గదర్శకములను చూడండి.
- 2020వ సంవత్సరమునకు వర్జీనియా పొగాకు ప్రొసెసర్ లేదా తయారీదారు లేదా పొగాకు లేదా పొగాకు ఉత్పత్తుల ఎగుమతి దారు లేదా పొగాకు ప్యాకర్ లేదా డీలరు లేదా కమర్షియల్ గ్రేడర్స్‌గా పొగాకు బోర్డులో క్రొత్త రిజిస్ట్రేషన్ నిమిత్తము దరఖాస్తులు ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా మాత్రమే పొగాకు బోర్డునకు ది.01-11-2019 లోగా చేసుకొనవలెను మరియు రెన్యువల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ నిమిత్తము దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా ది.30.11.2019 లోగా చేసుకొనవలెను.

- దరఖాస్తులు ఇ-ఫైలింగ్ ద్వారా మాత్రమే దాఖలు చేయవలెను. అట్లు కాకుండా మాన్యువల్ దరఖాస్తులు నేరుగా పొగాకుబోర్డు హెడ్ ఆఫీసునకు దాఖలు చేసిన తిరస్కరింపబడును.

పొగాకుబోర్డు నిబంధనలు 1976 సెక్షన్ 34 ఇ, 34 ఐ మరియు 36 నిబంధన మరియు ఉప నియమం 7 ఎ,బి పేర్కొన్న విధముగా రిజిస్ట్రేషన్ షరతులకు అనుగుణముగా , రిజిస్ట్రేషన్ మార్గదర్శకముల ప్రకారము అన్ని విధములుగా అర్హత కల్గిన సంస్థలకు వెంటనే రిజిస్ట్రేషన్ మంజూరు చేయబడును.

- పొగాకుబోర్డు నిబంధనలను 1976 ను అనుసరించి రెన్యువల్ పునరుద్ధరణ కొరకు దరఖాస్తుదారులు తమకు సంబంధించిన రిటర్న్సును సకాలంలో సమర్పించవలెను.
- పొగాకుబోర్డు చట్టం, 1975 నిబంధన సెక్షన్ 8ని అనుసరించి రిజిస్ట్రేషన్ మరియు రెన్యువల్ రిజిస్ట్రేషన్ కోరుకొనే వ్యాపారులు పొగాకుబోర్డు చట్టమును అనుసరించి పొగాకుబోర్డు జారీ చేయు ఆదేశములు మరియు నిబంధనలకు బద్ధులై ఉండవలెను.
- దరఖాస్తుదారులు అప్లికేషన్ కాపీతో పాటు డిక్లరేషన్ ఫారం తోపాటు డిమాండ్ డ్రాఫ్ట్ మరియు స్వీయధృవీకరణ పత్రములను పొగాకుబోర్డునకు సమర్పించవలెను.
- పొగాకుబోర్డు చట్టం, 1975 ను అనుసరించి పొగాకు ప్రాసెసర్ లేదా తయారీ దారు లేదా ప్యాకరు లేదా పొగాకు మరియు పొగాకు ఉత్పత్తుల ఎగుమతి దారునిగా లేదా డీలరుగా లేదా కమర్షియల్ గ్రేడర్‌గా పొగాకుబోర్డు నుండి చెల్లుబాటు అయ్యే లైసెన్సు లేకుండా పొగాకు ప్రాసిసింగ్ మరియు తయారీ దారునిగా మరియు పొగాకు ఉత్పత్తుల మరియు ఎగుమతిదారునిగా లేదా డీలరుగా లేదా ప్యాకర్‌గా లేదా కమర్షియల్ గ్రేడర్‌గా చెల్లుబాటు అయ్యే విధముగా లైసెన్సు లేకుండా పొగాకు కొనుగోలు మరియు అమ్మకం చేసిన యెడల పొగాకుబోర్డు చట్టం ప్రకారం చర్యలు తీసుకొనబడును.
- దరఖాస్తుదారులు మరే ఇతర సమాచారము మరియు సహాయం కొరకు పొగాకుబోర్డు, గుంటూరు టెలిఫోన్ నెం. 0863-2338484 మరియు 0863-2358399 (ఎక్స్‌టెన్షన్ నెం. 221) ద్వారా సంప్రదించవచ్చును.

(అద్దంకి శ్రీధర్ బాబు)

కార్యదర్శి

స్థలము: గుంటూరు

తేది: 27-09-2019